
# PAPER PUBLICATION




Scanned with OKEN Scanner

 ISBN : 978-93-5768-777-5

# విషయ సూచిక

మీతో ఒక మాట

ప్రముఖుల సందేశాలు

1. శ్రీమతి నందమూరి లక్ష్మీపార్వతి గారు
2. ఆచార్య ఇల్ల రవి గారు

హాస్య చంద్రిక ........................................................

| | | | |
|---|---|---|---|
| 1. | కన్యాశుల్కంలో మధురవాణి హాస్య చతురత | - డా॥ ఇల్ల రవి | 9-12 |
| 2. | సాంఘిక దురాచారాలను వెక్కిరించిన హాస్య సంజీవిని | - డా॥ మెండా దేవానంద్ కుమార్ | 13-16 |
| 3. | పేరడీ కవితల్లో హాస్యం | - డా॥ వై శ్రీలత | 17-20 |
| 4. | గార్దభాండం నాటిక - కొన్ని విశేషాలు | - డా॥ కానుకొల్లు బాలకృష్ణ | 21-25 |
| 5. | తెలుగు హాస్యము - వివిధ రీతులు | - డా॥ కె. సురేష్ కుమార్ | 26-30 |
| 6. | తెలుగులో హాస్య పత్రికలు - నిన్న నేడు రేపు | - డా॥ కప్పగంతు రామకృష్ణ | 31-36 |
| 7. | గౌరన - హరిశ్చంద్రోపాఖ్యానం - హాస్యరస పోషణం | - డా॥ చుక్కా యశోద | 37-41 |
| 8. | బలిజేపల్లి వారి సత్యహరిశ్చంద్రీయములో హాస్య సన్నివేశాలు | - డా॥ శామనపూడి వెంకటేశ్వరరావు | 42-47 |
| 9. | చిలకమర్తి ప్రహసనాలు - హాస్యం | - డా॥ ఆర్. శ్రీనివాసరావు | 48-53 |
| 10. | తెలుగు నాటకంలో హాస్యం | - డా॥ ఎన్. అనిత మార్గరేట్ | 54-57 |
| 11. | నవ్వాలను కొంటె కథలు - హాస్య పరిశీలన | - శ్రీ ఎన్. శ్రీకాంత్ | 58-62 |
| 12. | కన్యాశుల్కంలో హాస్య సన్నివేశాలు | - శ్రీ పేర్ల దాసు | 63-69 |
| 13. | శ్యామ సుందరీయం - హాస్య చతురత | - శ్రీ శివయ్య నాయక్ ఎస్. | 70-72 |
| 14. | మునిమాణిక్యం గారి ఉపాధ్యాయ ఉవాచలో హాస్యం | - శ్రీమతి షేక్ షానాజ్ బేగం | 73-78 |
| 15. | ఆధునిక సాహిత్యంలో - హాస్యావలోకనం | - డా॥ ఎస్. సత్యనారాయణ | 79-82 |
| 16. | గురజాడ కన్యాశుల్కం పాత్రలు - హాస్యం | - డా॥ జూరెడ్డి నిర్మల | 83-85 |
| 17. | బుద్ధవరపు కామేశ్వరరావు గారి హాస్య కథలు - అనుశీలన | - శ్రీమతి రేచర్ల శ్రీలక్ష్మి | 86-89 |
| 18. | ప్రహసనములు - హాస్యం | - డా॥ గూడూరి గ్లోరియానెట్ | 90-94 |
| 19. | కట్టమంచి వారి పీఠికల్లో హాస్యం | - డా॥ డి.కె. ప్రభాకర్ | 95-97 |
| 20. | సింక, ఎరికా, నవలికలో యాత్ర చరిత్ర | - డా॥ డి. సత్యలత | 98-101 |
| 21. | హాస్య ప్రసంగాలు - దర్బా బాబురావు | - డా॥ చదలవాడ విజయకుమార్ | 102-105 |
| 22. | హాస్యం శ్రీశ్రీ కథ | - డా॥ కనపాల జోసఫ్ | 106-109 |
| 23. | ముని మాణిక్యం కథల్లో హాస్యం | - డా॥ ఎస్. జ్యోత్స్నారాణి | 110-114 |



Scanned with OKEN Scanner

| | | |
|---|---|---|
| 24. బారిష్టర్ పార్వతీశం హాస్య చతురత | - శ్రీమతి పి. దేవి | 115-118 |
| 25. చమత్కారం - మూషికాలు | - డా॥ బి. శ్రీనివాసరావు | 119-121 |
| 26. ప్రాచీన పద్యం - హాస్యం | - డా॥ దార్లపూడి శివరామకృష్ణ | 121-124 |
| 27. నవ్వులో శివుడున్నాడు రా..! | - శ్రీ భమిడిపాటి గౌరీశంకర్ | 125-127 |
| 28. మొక్కపాటి నరసింహ శాస్త్రి హాస్య రచనలు-ఒక పరిశీలన | - డా॥ జి. రవికుమార్ | 128-129 |
| 29. వేమన పద్యాలు - హాస్య వైచిత్రి | - డా॥ పి. లత | 130-132 |
| 30. ఇక్కుర్తి నరసింహారావు గారి "సుఖీభవ" నాటిక - హాస్యచతురత | - డా॥ జి. శ్రీనివాస్ | 133-136 |
| 31. నాన్న - పాప కవితలలో హాస్యం | - శ్రీ తంత్రవహి శ్రీరామమూర్తి | 137-139 |
| 32. ఆధునిక సాహిత్యంలో హాస్య ప్రాధాన్యత | - శ్రీ పి. నాగేశ్వరరావు | 140-142 |
| 33. అనంతపురము జిల్లా జానపద గేయాలు - హాస్యం | - డా॥ బి. అశోక్ కుమార్ | 143-147 |
| 34. ఆధునిక తెలుగు సాహిత్యం - హాస్యరస ప్రస్తావన | - కుమారి ఎస్. హరిభక్త భానుశ్రీ | 148-152 |
| 35. సీమ బారతంలో హాస్యం | - డా॥ చిలక అనిత | 153-156 |
| 36. కందుకూరి, చిలకమర్తి రచనల్లో హాస్యం | - శ్రీ తోట శ్రీనివాసరావు | 157-160 |
| 37. వారణాసి నాగలక్ష్మి కథలు - హాస్యం | - శ్రీ గుదె శివశంకర్ | 161-164 |
| 38. వర విక్రయము - హాస్య రసపోషణ | - శ్రీ అందె గోపికృష్ణ | 165-168 |
| 39. చింతా దీక్షితులు రచించిన కథ ఆంధ్ర దోమల సభ - హాస్య చతురత | - శ్రీ ఎస్.డి.బి. కృష్ణ పారుపూడి | 169-172 |
| 40. గుఱ్ఱం జాషువా జీవితం - హాస్య గుళికలు | - నోసిన వెంకటేశ్వర్లు | 173-175 |
| 41. నాటక రంగంలో హాస్య రసపోషణ | - శ్రీ కె. అమృత జ్యోత్స్న | 176-181 |
| 42. సినీరంగంలో హాస్య సేద్యం చేసిన జంధ్యాల | - శ్రీ ముత్యాల రాఘవ గణేష్ కుమార్ | 182-183 |
| 43. గుర్రమెక్కాలన్న హాస్యం కోరిక తీర్చిన గణపతి | - కుమారి మత్తే రత్నశ్రీ | 184-186 |
| 44. ప్రాచీన, నవీన సాహిత్యంలో హాస్య బేధం | - కుమారి సాధుల విజయ భార్గవి | 187-189 |
| 45. సోషల్ హాస్యం | - కుమారి కాకరపల్లి పావని | 190-192 |
| 46. పానుగంటి సాక్షి వ్యాసాలు - హాస్య పరిశీలన | - కుమారి పోలిశెట్టి బాల సుస్మిత | 193-196 |


Scanned with OKEN Scanner

# 28. మొక్కపాటి నరసింహ శాస్త్రి హాస్య రచనలు – ఒక పరిశీలన

డా. జి. రవికుమార్,
తెలుగు అధ్యాపకులు,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నరసన్నపేట,
శ్రీకాకుళం జిల్లా.
చరవాణి: 9493577863.

ఆధునిక వచన వ్యాయం లేశమాత్రం పరిచయం కలవారికైనా మొక్కపాటి నరసింహశాస్త్రి సుపరి... ఈయన 1892లో జన్మించారు. ఇంగ్లాండ్ లోని ఎడింబరో విశ్వవిద్యాలయంలో వ్యవసాయ శాస్త్రానికి సంబం... కోర్సు చదివి మధ్యలోనే స్వదేశానికి తిరిగి వచ్చారు. బందరు జాతీయ కళాశాలలో పనిచేశారు. ఏకోదరుల, మనోహరి అను నవలలు సుబ్బారాయుడు, సత్యం వద, పెద్దమామయ్య, అనశ్వరం వంటి ఏకాంకికలు ... హాస్యరసం మొదలగు విమర్శనలు వీరి కలం నుండి వెలువడ్డాయి. గాజుపాలెం గాంధీ, నేటి వరూధిని, ... గారి బాతాఖాని లాంటి కొన్ని హాస్యరచనలు ఉన్నా రచయితకు పేరు నిలిపింది మాత్రం బారిష్టర్ పార్వ... అనటంలో అతిశయోక్తి లేదు.

శాస్త్రిగారు స్వతహాగా హాస్య సంభాషణా చతురుడు. తన విదేశీ ప్రయాణ అనుభవాలు కొన్ని తాను స్వ... చూసినవి, ఊహించినవి మరికొన్ని తమాషాలు, హాస్య సన్నివేశాలు జోడించి ఒక కుర్రాడికి అంటకట్టి కథానా... చేశారు. అతడే బారిష్టర్ పార్వతీశం. హాస్యంలో ఈ పార్వతీశం రచయితను కూడా మించిపోయాడు.

తెలుగు సాహిత్యంలో హాస్యరస ప్రాధాన్యం గల రచనలు తక్కువగా వచ్చాయి. ప్రాచీన నాటకాల్లో హాస్య... విదూషకుని పాత్ర ద్వారా కొంత వరకు పోషించబడేది. అయితే హాస్యమే ప్రధానరసంగా గల రచనలు ... చెప్పాలి. దీనికి గల కారణం హాస్యం వ్యక్తి గౌరవాన్ని, హుందాతనాన్ని తగ్గిస్తుందని ప్రాచీన కవుల అభిప్రా... కావచ్చును. ఆధునిక కాలంలో కందుకూరి, చిలకమర్తి, పానుగంటి, గురజాడ మొదలగు వారు హాస్యరస... రచనల ద్వారా కావ్య గౌరవాన్ని కలిగించారు. మొక్కపాటి నరసింహ శాస్త్రి కూడా ఈ కోవకు చెందినవారే.

వికృత, వేష, భాషా, చేష్టల వలన కలిగేది హాస్యమని ఆలంకారికుల అభిప్రాయం. దీని స్థాయీభా... "హాసము". అనుమానము, అసూయ, చపలత్వము, తొందరపాటుతనము హాస్యానికి హేతువులు. బారిష్టర్ పార్వ... నవలా పీఠికలో డబ్ల్యూ డబ్ల్యూ జాకోబ్ గారి ప్రస్తావన ద్వారా శాస్త్రిగారి రచనలపై ఆంగ్ల సాహిత్య ప్రభావం ... ఉన్నట్లు తెలుస్తున్నది.

బారిష్టర్ పార్వతీశం నవలా సన్నివేశ కల్పనలో శాస్త్రి గారు అచ్చ తెలుగు సంస్కృతీ పరిమళాల ప... ద్వారా హాస్యాన్ని సృజించారు. ముఖ్యంగా ఇంగ్లాండ్ ప్రయాణానికి సిద్ధం చేసుకున్న సామాగ్రి దంత ధా... కచికలపొడి, నాలుక గీసుకునేందుకు తాటాకులు, పడుకునేందుకు మడతమంచం, మొలత్రాడు, సీనా రే... బొట్టు పెట్టుకునేందుకు చాదు, సిల్కురుమాలు మొదలగు వాటి ద్వారా నాటి వ్యవస్థీకృత అలవాట్లను ఆవిష్క...

హాస్యానికి గడుసుదనం తోడైతే రక్తి కడుతుంది. స్కూలు తనిఖీకి వచ్చిన ఇన్స్పెక్టర్ పార్వతీశాన్ని ఇలా ప్రశ్నిం... ఎటువంటి వస్తువుపై కాంతికిరణం పడితే పరావర్తనం చెందుతుందని? అయితే స్కూలు పైకప్పులోని రంధ్రం... పడుతున్న సూర్యకిరణాలకు ఇన్స్పెక్టర్ బట్టతల మెరుస్తూ కనిపించింది. పార్వతీశం టక్కున "బట్టతలం"... సమాధానం ఇచ్చాడు. అంతే పిల్లల నవ్వులు. అధ్యాపకుని అగచాట్లు. ఇన్స్పెక్టరుకు భంగపాటు. ఇదీ గడుసు...



Scanned with OKEN Scanner

ISBN : 978-93-5768-777-5

కూడిన చమత్కారం అంటే...

అమాయకత్వం ద్వారా కూడా హాస్యాన్ని తెప్పించవచ్చును. అలాగే అతి జాగ్రత్త, గోప్యతల వలన కూడా సాధించవచ్చును. రైలు కౌంటర్ దగ్గర టికెట్ కొన్న సందర్భంలో "ఏ ఊరికీ" అని స్టేషన్ మాస్టర్ అడిగినప్పుడు "ఏ ఊరు వెళితే నీకెందుకు" టిక్కెట్ ఇవ్వమని చెప్పిన పార్వతీశం మాటల్లో అమాయకత్వమే కాకుండా ఎవరికీ తెలియకుండా బయలుదేరిన తన గురించి గోప్యంగా ఉంచుకోవాలన్న తపన మరియు జాగ్రత్త వలన పాఠకులకు వినోదాన్ని ఇచ్చాడు.

వికృత వేషధారణ మరియు చేష్టితముల ద్వారా హాస్యమును పండించవచ్చును. ప్రాచీన నాటకములందలి విదూషక పాత్రాదులు ఈ రకమైన హస్యమును పోషించాయి. కానీ పార్వతీశం తన వెర్రితనపు చేష్టలు, వేషాలు ద్వారా అవహేళనకు గురైనప్పటికీ వీలైనంతవరకు తమాయించుకుని తన అమాయకత్వాన్ని చమత్కార యుతంగా సరిదిద్దుకునే సమయస్ఫూర్తిని కలిగియుండుట పాఠకులను ముగ్ధులను చేస్తుంది. ఉదాహరణకు మద్రాసులో ఆడవాళు పెట్టుకునే టోపీకొని హేళనకు గురై చివరకు మా బంధువులకు బహుమతిగా ఇవ్వటానికని చెప్పి వాళ్ళ నోరు మూయించాలను కోవటం, భోజనశాలలో ఫోర్కులు, చంచాలు ఉపయోగించలేకుండుట, ఫ్రాన్స్ లో అద్దాల షాపులో తివాచీ మీద నడిస్తే పాడవుతుందని ప్రక్కగా నడిచి జారిపడుట మొదలగునవి.

క్రొత్త ప్రదేశాలకు వెళ్లినప్పుడు కొత్త పద్దతులు కొన్ని చిన్నవే అయిన అనుభవాలు మనల్ని నవ్వుకునేలా చేస్తాయి. లిఫ్ట్ ఎక్కి గది అనుకునేలోగా అది పైకి కదులుతున్నప్పుడు పడే కంగారు, స్టీమర్లో మూత్ర విసర్జనకు ఎక్కడకు పోవాలో తెలియక గిలగిల్లాడుట, ఇంగ్లాండులోని తన ఇంటి యజమానురాలికి ఆవకాయ రుచి చూడమని ఇవ్వగా ఆమె జాము అనుకుని రొట్టెనిండా రాసుకుని తినగానే నోరంతా ఒకటే మంటలు.. పెడబొబ్బలూను... తమ ప్రాంతం కాని ఆహారం తినటం వల్ల ఏర్పడిన వికృతి ద్వారా జనించిన హాస్యమిది.

మానవుడు చాలా విచిత్రమైన జీవి. తాను ఏ కారణం చేత బాధపడ్డాడో అది ఇతరులకు సంభవిస్తే సానుభూతి పోయి హేళన చేయుట పరిపాటి. ఇంగ్లాండు వచ్చిన రమణ అను వ్యక్తి ముక్కుపొడుము వెంట తెచ్చుకోగా పార్వతీశం తాను తెచ్చుకున్న కచ్చికల పొడి సంగతి మరచి అతన్ని ముక్కుపొడుంగాడని వెక్కిరించటాన్ని మానవుల బలహీనతగా చూపిస్తూ హాస్యాన్ని రాబట్టారు.

ఫిఫ్త్ ఫారం చదివిన కుర్రాడు ఇంగ్లాండు ప్రయాణం అతని వెర్రి చేష్టలు పాఠకునికి సంశయాత్మకంగా అనిపించక మానదు. అసలు హాస్యరసం మనసారా నవ్వుకోటానికేగాని ఔచితీ విచారతర్కంతో బుర్రలు బద్దలు కొట్టుకోటానిక్కాదు. అజ్ఞానానికి, పొరపాట్లకు ఔచిత్య విచారమేమి? అసలు అవే కదా హాస్యరస హేతువులు.

పార్వతీశం అనగానే గిరీశం కూడా గుర్తుకు వస్తాడు. వీరిద్దరి పేర్లలో కూడా సామ్యం ఉంది కానీ స్వాభావిక వైరుధ్యం వీరిని ప్రత్యేకంగా చూపిస్తుంది. గిరీశం ఇతరుల్ని ఇబ్బంది పెడుతూ హాస్యాన్ని పలికిస్తే పార్వతీశం తాను ఇబ్బంది పడి పాఠకులకు హాస్యాన్ని పంచుతాడు. ఈ విధంగా మొక్కపాటి వారు పోషించిన హాస్యం బహుధా ప్రశంసనీయం.

## పరామర్శ గ్రంథాలు :

1) బారిస్టర్ పార్వతీశం : జె. కె. పబ్లికేషన్స్ - 2017
2) శత వసంత సాహితీ మంజీరాలు
గ్రంథాలయ వయోజన మాస పత్రిక - జనవరి 2000



Scanned with OKEN Scanner